## రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత ఐలన్నకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, చిట్యాల :** మారుమూల గ్రామం నుంచి అంచెలంచెలుగా ఎదిగి పత్రికా రంగంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న ప్రజాపక్షం విలేఖరి కాట్రేవుల ఐలన్నకు అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ శనివారంజయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన ప్రజాపక్షం రిపోర్టర్ ఐలన్నకు ఘనంగా సన్మానించామని తెలిపారు. అనంతరం పుల్ల మల్లయ్య, జన్నె యుగేందర్, సరిగొమ్ముల రాజేందర్, దాసారపు నరేష్ లు మాట్లాడుతూ పత్రికా రంగంలో ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరిస్తూ చీకటి కోణంలో జరుగుతున్న సంఘటనలు సమస్యలు వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి తెలియపరచన్నారు. తన కలంతో అనేక కథనాలను విషయాలను రాస్తూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నె యుగేందర్, ప్రముఖ గేయ రచయిత దాసారపు నరేష్, కాళాకారుల మండల అధ్యక్షుడు రజినీకర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్, గడ్డం సదానందం, దూడపాక సరోత్తం, సరిగొమ్ముల రాజు, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## దామెర ఎంపీడీవోగా విమల



**వరంగల్ వాయిస్, దామెర :** దామెర ఎంపీడీవోగా పనిచేస్తున్న గుమ్మడి కల్పన బదిలీ కాగా నూతన ఎంపీడీవోగా జి. విమల దామెరకు బదిలీ అయినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం విమల వేలేరు ఎంపీడీవోగా పని చేస్తున్నారు. సోమవారం దామెర ఎంపీడీవోగా విధుల్లో చేరుతున్నట్లు ఆమె తెలిపారు.

## టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డిని కలిసిన ఉద్యోగులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి. వరుణ్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కంపెనీ ఉద్యోగులు రిప్రజెంటేషన్ అందజేశారు. దీనిపై సీఎండీ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధ్యక్షుడు ఆరెపల్లి శ్రీనివాస్ ఏఈ, కంపెనీ కార్యదర్శి బక్క. దానయ్య ఏడీఈ, కంపెనీ ఉపాధ్యక్షులు రౌతు రమేష్ కుమార్ ఎల్ఐ, కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ.లక్ష్మీనారాయణ ఎల్ఐ, కంపెనీ ట్రెజరర్ స్వదేశ్ కుమార్ ఏఈ, ఉమ్మడి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలి

**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** బీసీ కుల గణన, ఎస్సీ రిజర్వేషన్ ఏబీసీడీ వర్గీకరణ చట్టబద్ధతపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం కేంద్రంలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు కమలాపూర్ రమేష్ అధ్యక్షతన శనివారంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులుదొమ్మటి సాంబయ్య, వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పెరుమాళ్ల రామకృష్ణ, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాది జడ్పీటీసీ కక్కర్ల రాధిక రాజు, ఎంపీపీ మార్క సుమలత రజినీకర్ గౌడ్, మాజీ సర్పంచి పర్వతగిరి రాజు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, మాజీ చైర్మన్ బోరిగం స్వామి, మాజీ వైస్ ఎంపీపీ సాంబయ్య, ముద్దం కృష్ణ, నాగెల్లి సామెల్, తనువుల సందీప్ పాల్గొన్నారు.

# కులగణనలో మున్నూరు కాపులను తక్కువగా చూపి కుట్ర చేశారు

### ▪ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణలో మున్నూరుకాపుల జనాభా 28 లక్షలు ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపించిన కుల గణన సర్వేలో మున్నూరుకాపులు కేవలం 15 లక్షల మంది మాత్రమే ఉన్నట్లు చూపి కుట్ర చేశారని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో లెక్క తేలిన ప్రకారంగా మిగతా 13 లక్షల మంది మున్నూరు కాపుల లెక్క ఎక్కడికి పోయిందని కొండా దేవయ్య ప్రశ్నించారు. వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షుడు గైనేని రాజన్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటకం పెంటయ్య, రాష్ట్ర కార్యదర్శి బండి కుమారస్వామి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రవికుమార్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. మున్నూరుకాపు ముద్దుబిడ్డలు ముందుండి వరంగల్ లో బీసీ రాజకీయ యుద్ధభేరి సభ విజయవంతం చేసినప్పటి నుంచీ తమ పీఠాలు కదులుతాయని అగ్రకుల నాయకులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిద్ర పట్టడం లేదని కొండా దేవయ్య అన్నారు. అందుకే బీసీ కులాల్లో చిచ్చుపెట్టేందుకు, రాజకీయంగా, ఆర్థికంగా చైతన్యవంతంగా ఉన్న మున్నూరు కాపుల జనాభాను తగ్గించారని కొండా దేవయ్య అన్నారు. వాస్తవ లెక్కలు చూపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఆ తర్వాత ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లలో ఎక్కువ సీట్లు ఇవ్వాల్సి వస్తుందని మున్నూరుకాపులను లెక్కల్లో తగ్గించి చూపి, బతికుండగానే చంపేశారని, దీంతో విద్య, ఉద్యోగాల్లో కూడా అవకాశాలు తగ్గుతాయని కొండా దేవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా 58శాతం ఉండాల్సిన అన్ని బీసీ కులాల జనాభాను కూడా 45శాతానికి తగ్గించి చూపి 40 లక్షల మంది బీసీ జనాభాను గల్లంతు చేశారని అన్నారు.10శాతం ఈ.డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్ల కోసమే ఓసీ జనాభా పెరిగినట్లు దొంగ జనాభా గణన చేయించారన్నారు. ఈ మీడియా సమావేశంలో మున్నూరుకాపు సంఘం వరంగల్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పోతు కుమారస్వామి, సంఘం నాయకులు పూజారి సత్యనారాయణ, బక్కి రాజ్ కుమార్, కందుల సృజన్ కాంత్, తోట కనకరాములు, మందాటి మనోజ్, కొండ్ర సతీష్, కొరివి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ప్రజల చారిత్రాత్మక విజయం

### బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ లఖన్ వ్యాస్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** బీజేపీకి చారిత్రాత్మక విజయం అందించిన ఢిల్లీ ప్రజలందరికీ అభివందనాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మి నారాయణ వ్యాస్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు లో బీజేపీ ఘన విజయం సాధించటం పట్ల స్తానిక గాంధీ సెంటర్ లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. దేశ రాజధాని ఢిల్లీ ప్రజలు బీజేపీని గెలిపించి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా ఇచ్చారన్నారు. తెలంగాణ, కర్ణాటక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ త్వరలోనే దేశంలో దుకాణం మూతపడి కాంగ్రెస్ పని ఖతమన్నారు. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ప్రజలు చీకొట్టారన్నారు. ఎన్నికల హామీలు ఒకటి కూడా అమలు చేయకుండానే అన్ని అందించామని ఛాన్స్ దొరికినప్పుడల్లా రేవంత్ రెడ్డి డబ్బు కొడుతున్నారని వాస్తవానికి ఒక గ్రామంలో కూడా ఆరు పథకాలు పూర్తిగా అమలు కాలేదన్నారు. తెలంగాణలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కూడా ఇదే తీర్పు రిపీట్ అవుతుందని స్పష్టం చేశారు. బీజేపీ, నరేంద్ర మోడీ శాంతియూత పాలన అస్వాదిస్తున్న ప్రజలు తెలంగాణలోని మున్సిపాలిటీ, కార్పొరేషన్ల చైర్మన్ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ రాయల రాంబాబు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండలాధ్యక్షలు గణేష్ నాయక్, బీసీ మెర్చా మండలాధ్యక్షులు కోడవండక్ వెంకన్న, టౌన్ అధ్యక్షులు దేవ నాయక్, కార్యదర్శి పవన్ కల్యాణ్, హర్షవర్దన్, రవి నాయక్ పాల్గొన్నారు.

## అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పది



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలోని చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో దుబ్బాసి మానస నవీన్ దంపతులు శనివారం అన్నదానం నిర్వహించారు. శ్రీ దేవి–భూదేవి సమేత చెన్న కేశవ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. శనివారం ఈ ఉత్సవానికి హాజరైన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు అన్నదాన దాతలు దుబ్బాసి మానస నవీన్ వెల్లడించారు. కన్నుల పండువగా జరిగిన చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రజల అధిక సంఖ్యలో సకుటుంబ సపరివారం సమేతంగా విచ్చేసి, స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు పేర్కొన్నారు. స్వామివారి సేవలో భాగంగా గత తొమ్మిదేళ్లుగా దుబ్బాసి మానస నవీన్ అన్న ప్రసాదం అందిస్తుండటం పట్ల భక్తులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు. అన్నదానం అన్ని దానాల్లో కెల్లా గొప్పదానమని, అందులో పవిత్రమైన ఆలయంలో స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదం అందించడం గొప్ప విషయమని పలువురు తెలిపారు.

## 10న ప్రజావాణి రద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ (MLC)టీచర్ నియోజకవర్గ ఎన్నికలు దృష్ట్యా, అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో భాగంగా సోమవారం (ఈ నెల 10న) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి, జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ, సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కన్నుల పండువగా శ్రీ మహాదేవ స్వామి వారి కళ్యాణం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం శ్రీ మహాదేవ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా, రేణుక దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి టీటీడీ వేద పండితులు దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి శ్యామ్ శర్మ, పిండి శ్రీనివాస శర్మ వేదమంత్రాలతో అంగరంగా వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మహా శివుడికి ప్రతి ఏటా కల్యాణం నిర్వహించడం జరుగుతుంది. గణపతి పూజ కలశాభిషేకం, హోమం పూర్ణావతి, కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



ప్రజలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త బెల్దే లక్ష్మీ నారాయణ–విజయలక్ష్మి దంపతులు అమ్మ వారికి వెండి కిరీటం బహుకరణ చేశారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల వేదకుమార్ దంపతులు, వినయ్ కుమార్ దంపతులు, బచ్చు చిరంజీవి, ఓరుగంటి శంకర్ లింగం, గందె రవీందర్, లింగయ్య, పోకల పోషనాథం, పోకల హరిప్రసాద్, పల్ల వెంకటరమణ, పల్ల కృష్ణమూర్తి, బచ్చు శ్రీనివాస్, బాలరాజు, లక్ష్మయ్య, సంతోష్,సతీష్, కరుణాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.